## పోలీసుల ఆధ్వర్యంలో కంటి పరీక్షా శిబిరం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్-అలైవ్ కార్యక్రమంలో కంటి పరీక్షా శిబిరంను నిర్వహించారు. గురువారం డిజిపి శివధర్‌రెడ్డి ఆదేశాలతో మల్కాజ్‌గిరి సిపి అవినాశ్‌మహంతి, డిసిపి రాహుల్‌రెడ్డి, అదనపు డిసిపి లక్ష్మిల సూచనల మేరకు శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంతాయిపల్లి బిట్స్ చౌరస్తా వద్ద కంటి పరీక్షా శిబిరంను నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌కు చెందిన విజన్ టెక్నీషియన్ శ్రావణి సహకారంతో కంటి పరీక్షా శిబిరాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ శిబిరంలో ఎసిపి శంకర్ రాజు, సిఐ శంకరయ్య, డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ రాజు పర్యవేక్షణలో ఎస్‌ఐలు నవీన్‌రెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు. దీనిలో భారీ వాహన డ్రైవర్లకు కంటి చూపు సరిగ్గా ఉందో లేదో పరిశీలించి, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సం

**మేడ్చల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని సోమారం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆల య వార్షికోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సా యంత్రం మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.



నిరసన తెలుపుతున్న బాధితురాలు అశ్విని

## ప్రేమించి పెళ్లాడి 20 రోజులకే పరార్

### -భర్త ఇంటి ముందు బాధితురాలు ధర్నా

**దౌల్తాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మాయమాటలతో నమ్మించాడు. మనువాడి మమకారం పంచాడు..తీరా 20 రోజులు గడవక ముందే అసలు రంగు బయట పెట్టాడు. కులం తక్కువన్న కారణంతోనో. లేదా పెళ్లి ఇష్టంలేకనో తెలియదు కానీ, కట్టుకున్న భార్యను నడిరోడ్డుపై గాలి కొదిలేసి భర్త తన కుటుంబంతో కలిసి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లావాద్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లావాద్ గ్రామంలో నివాసం ఉంటున్న అశ్విని(22) అనే దళిత యువతి, అదే గ్రామమైన బిసి సామాజిక వర్గానికి చెందిన కొంగ బుగ్గప్ప(25) అనే యువకుడు గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. యువతి దళిత సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి కాగా, యువకుడు బీసీ సామాజిక వర్గానికి చెందినవాడు. పెద్దలు ఒప్పుకోకపోయిన, ప్రాణంగా ప్రేమించానని నమ్మబలికిన యువకుడు ఈనెల 03న కులాంతర వివాహం చేసుకోవడం జరిగిందని అమ్మాయి అశ్విని తెలిపింది. కొద్దిరోజులు కాపురం సజావుగానే సాగుతున్నట్లు నటించిన అబ్బాయి, అబ్బాయి కుటుంబ సభ్యులు లోలోపల మాత్రం ఆమెను వదిలించుకునేందుకు ప్లాన్ చేశారని, అయితే పెళ్లయిన కొన్ని రోజులకే తన భర్త, అత్త మామలు బెదిరించి నువ్వు దళిత అమ్మాయివని, మా అబ్బాయిని ఎలా పెళ్లి చేసుకున్నావని టార్చర్ పెట్టేవారని, అబ్బాయి బీసీ కులానికి సంబంధించిన వ్యక్తి కావడంతో తనను నడిరోడ్డుపై వదిలి యువకుడు ఇంటిల్లిపాది మొత్తం కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి పారిపోయారని బాధితురాలు తెలిపింది. భర్త ఆచూకి లభించకపోవడంతో బాధితురాలు అశ్విని కన్నీరుమున్నీరైంది. నమ్మివచ్చిన తనను ఇలా నడిరోడ్డుపై వదిలేస్తారని ఊహించలేదని, కులం పేరుతో చిన్నచూపు చూసి మోసం చేశారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలు అశ్విని తన భర్త ఇంటి ముందు బైటాయించి తనకు న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుండి కదిలేది లేదని అన్నది. నమ్మి వచ్చిన తనను నడిరోడ్డుపై వదిలేసిన భర్తపై చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని బాధితురాలు అశ్విని తన కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కులం పేరుతో వివక్ష చూపి తనను మోసం చేశారని ఆమె వాపోయింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ సంధర్బంగా బాధితురాలు అశ్విని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై బి.రాజ్‌కుమార్ తెలిపారు.





# పెద్ద దిక్కు ఎవరు?

## పట్టించుకునే వారు లేక నీరసిస్తున్న నర్సంపల్లి

**పాలకవర్గం లేక చిన్నబోతున్న గ్రామం- నిలిచిపోయిన పంచాయతీ ఎన్నికలు-మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ భార్య సోనా ఓటు బదిలీ వివాదం- హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు బ్రేక్ - కుంటుపడుతున్న గ్రామాభివృద్ధి -నూతన సర్పంచ్ కోసం గ్రామస్తుల ఎదురుచూపు**

**రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** నర్సంపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వెనుక కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నర్సంపల్లి గ్రామ పంచాయతీకి ఎస్టీ మహిళ రిజర్వేషన్ రావడంతో, మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ భార్య నేనావత్ సోనా నామినేషన్ వేయడానికి ముందుకు వచ్చారు. అయితే, ఆమె ఓటు నర్సంపల్లి కాకుండా ఇర్విన్ గ్రామపంచాయతీకి బదిలీ అయి ఉండటంతో, ఎన్నికల అధికారులు మీ ఓటు ఈ గ్రామంలో లేదు అంటూ నామినేషన్‌ను స్వీకరించలేదు. దీంతో ఆ దంపతులు న్యాయ పోరాటానికి దిగుతూ హైకోర్టును ఆశ్రయించారు.
ఈ అంశాన్ని పరిశీలించిన హైకోర్టు, నర్సంపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో నర్సంపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా నిలిచిపోయాయి.జిల్లా వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు పూర్తయినా, ఒక్క నర్సంపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలు మాత్రమే ఆగిపోవడం అధికార వర్గాల్లోనూ,



మురుగునీటితో అధ్వానంగా ఉన్న రహదారి

రాజకీయ వర్గాల్లోనూ ప్రత్యేక చర్చకు దారి తీసింది. దీంతో ఈ గ్రామంపై జిల్లా స్థాయిలో ప్రత్యేక దృష్టి కేంద్రీకృతమైంది. ఎన్నికలు జరగకపోవడంతో గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయి. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాలపై పర్యవేక్షణ లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో మొత్తం 526 గ్రామ పంచా యతీలు ఉండగా, నర్సంపల్లి ఒక్కటే ఎన్నికలు లేని గ్రామంగా మిగిలి పోవడం ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. న్యాయ ప్రక్రియ త్వరగా పూర్తై, నర్సంపల్లికి నూతన సర్పంచ్ ఎన్నికై గ్రామా భివృద్ధి తిరిగి గాడిలో పడాలని గ్రామ స్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**కేంద్ర నిధులు కోల్పోతున్నాం....**

నర్సంపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడం



**- పెద్దయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు**

వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులను కోల్పోతున్నాం. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తోంది. ఇటీవల రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు అయ్యాయి. అయితే మా గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎన్నిక జరగకపోవడంతో ఆ నిధులు నిలిచిపోయాయి. ఎన్నికలు లేకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోవడమే కాకుండా, భవిష్య త్తులో మరిన్ని నిధులు కోల్పోయే ప్రమాదం ఉంది. తక్షణమే గ్రామపంచాయతీ ఎన్ని కలు నిర్వహించి, నూతన సర్పంచ్‌ను ఎన్నుకోవాలి. అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నిధులు గ్రామానికి అందుతాయి. గ్రామాభివృద్ధికి ఇది అత్యంత అవసరం. జిల్లాలోని ఇతర గ్రామపంచాయతీలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంటే, నర్సంపల్లి మాత్రం ఎన్నికలు లేక వెనుకబడి పోతోందని, ఈ పరిస్థితిపై ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించాలి.

**రెండున్నర ఏళ్లుగా సర్పంచ్ లేరు**
**నేనావత్ బాలునాయక్, కాంగ్రెస్ నాయకులు**

మా గ్రామ పంచాయతీలో రెండున్నర సంవత్సరాలుగా సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడం దురదృష్టకరం. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధి లేకుండా గ్రామ పాలన సాగించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అవమానం. ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు నర్సంపల్లికి ఆగిపోయాయి.ఇతర గ్రామ పంచాయతీలకు ఇప్పటికే రెండు విడతల్లో కేంద్ర నిధులు విడుదలై అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయి. కానీ నర్సంపల్లి మాత్రం నిధుల లేమితో వెనుకబడి ఉంది. రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల పనులు నిలిచిపోయాయి. ప్రజలు రోజువారీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.ఒక్కరి ఓటు కోసం ప్రజల హక్కులను కాలరాస్తూ ఎన్నికలను వాయిదా వేయడం సమంజసం కాదు. తక్షణమే ఎన్నికల కమిషన్ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి, గ్రామానికి కేంద్ర, రాష్ట్ర నిధులు వచ్చేల చూడాలి.

# ఇబ్రహీంపట్నంలో కుర్చీ వేట

**ఇబ్రహీంపట్నంలో ప్రజా తీర్పును అధికార బలం వెక్కిరిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో 15 మంది కౌన్సిలర్ల మద్దతుతో బిఆర్ఎస్ స్పష్టమైన మెజార్టీ సాధించినా, 8 స్థానాలున్న కాంగ్రెస్ కూడా పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. కిడ్నాప్ రాజకీయాలు, అధికారులపై ఒత్తిళ్ల నేపథ్యంలో మున్సిపల్ రాజకీయ చదరంగంలో ఎవరికి ఎవరు చెక్ పెడతారో చూడాలి.**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం. ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకునేది పారదర్శకమైన పాలన కోసమే. కానీ, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే, ప్రజల తీర్పు కంటే అధికార బలం. ఓటరు నాడి కంటే రాజకీయ ఎత్తుగడలే పైచేయి సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. గెలిచిన పార్టీకి పీఠం దక్కకుండా, అధికార పార్టీ చేస్తున్న హడావుడి ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**స్పష్టమైన తీర్పు.. అస్పష్టమైన వ్యూహాలు**

మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాగానే ఇబ్రహీంపట్నం ఓటరు ఎటువైపు ఉన్నాడో స్పష్టమైంది. 24 వార్డులున్న ఈ మున్సిపాలిటీలో 13 స్థానాలను గెలుచుకున్న బీఆర్ఎస్ తన బలాన్ని నిరూపించుకుంది. దీనికి తోడు బీఆర్ఎస్ కు ఒక స్వతంత్ర అభ్యర్థి, మరో బీజేపీ కౌన్సిలర్ మద్దతు తెలపడంతో ఆ పార్టీ బలం 15కు చేరింది. అంటే, సాధారణ మెజార్టీ 13 కంటే ఎక్కువే ఉంది.

కానీ, కేవలం 8స్థానాలకే పరిమితమైన అధికార పార్టీ అడ్డదారుల్లో కుర్చీని కైవసం చేసుకోవాలని చూడటం ప్రజాస్వా మ్యవా దులను విస్మయానికి గురిచేస్తోంది. ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో ఓటును కలుపుకున్నా కాంగ్రెస్ బలం 10 మాత్రమే. మరి 15 మంది బలం ఉన్న పార్టీని కాదని, 10 మంది ఉన్న పార్టీ పీఠంపై కన్నేయడం వెనుక ఉన్న మర్మమేమిటి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం. ఓటమిని హుందాగా అంగీకరించి ప్రతిపక్ష పాత్ర పోషించాల్సింది పోయి, గెలిచిన కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి అదృశ్యం కావడం, దానిపై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు కావడం చూస్తుంటే.. ఇబ్రహీంపట్నం రాజకీయం ఎంతటి దిగజారుడు స్థితికి చేరుకుందో అర్థమవుతోంది. గెలిచి నోళ్లు భయంతో క్యాంపుల్లో.. ఓడినోళ్లు ధీమాతో కుర్చీ వేటలో" అన్న చందంగా తయారైంది పరిస్థితి.

**సంఖ్యాబలం ఉన్నా తప్పని హైడ్రామా..**
**ప్రజా తీర్పును కాలరాస్తున్నారని స్థానికుల మండిపాటు**
**ఇబ్రహీంపట్నంలో ఎటూ తేలని మున్సిపాల్టీ పాలకవర్గ ప్రమాణం**

**అధికారుల తీరుపై ఆరోపణలు**

ఈ రాజకీయ చదరంగంలో పలు శాఖల అధికారులు సైతం అధికార పార్టీకి



పావులుగా మారుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చైర్మన్ ఎన్నిక ప్రక్రియను సకాలంలో పూర్తి చేయకుండా వాయిదా వేయడం వెనుక, అధికార పార్టీకి సమయం ఇచ్చే ఉద్దేశం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి, పైస్థాయి ఒత్తిళ్లకు తలొగ్గడం వ్యవస్థకే ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**మా ఓటుకు విలువ లేదా?**

మేము ఓటు వేసి గెలిపించిన అభ్యర్థులు ఒక పార్టీలో ఉంటే, పీఠం మాత్రం వేరే పార్టీకి ఎలా దక్కుతుంది? అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అప్రజాస్వామిక పద్ధతులు కొనసాగితే అసలు ఎన్నికలు ఎందుకు? ఓటు హక్కు ఎందుకు? అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంతో పీఠం దక్కించుకోవచ్చు ఏమో కానీ, ప్రజల మనసులను గెలవడం అసాధ్యమని కాంగ్రెస్ నాయకులు గ్రహించాల్సిన అవసరం ఉంది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠంపై ఇప్పుడు నడుస్తున్నది కేవలం కుర్చీ లాట మాత్రమే కాదు.. అది ప్రజా తీర్పుకు, అధికార గర్వానికి మధ్య జరుగుతున్న పోరాటం. చివరకు ప్రజాస్వామ్యం గెలుస్తుందా? లేక రాజకీయ కుతంత్రాలే విజయం సాధిస్తాయా? అనీ ప్రజల జోరుగా చర్చించుకుంటున్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఫైజాన్ అహ్మద్

## అదనపు కలెక్టర్‌గా ఫైజాన్ ఆహ్మద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన అదనపు కలెక్టర్‌గా ఫైజాన్ ఆహ్మద్ (ఐఏఎస్-స్థానిక సంస్థలు) నియమితులై బాధ్యతలు స్వీకరించారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని కలెక్టరేట్‌లోని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) కార్యాలయంలోని ఛాంబర్‌లో నూతన అదనపు కలెక్టర్‌గా ఫైజాన్ ఆహ్మద్ బాధ్యతలు స్వీకరించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా ఫైజాన్ ఆహ్మద్ (2021-ఐఏఎస్)ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన ముందుగా కలెక్టరేట్‌కు విచ్చేసి జిల్లా కలెక్టర్ మనుచౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఫైజాన్ ఆహ్మద్ నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీపై వచ్చి నియమితులై బాధ్యతలు స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా రాధికగుప్తా కొనసాగుతూ గత డిసెంబరు 26న ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు.
ఇక మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాధిక గుప్తా (స్థానికసంస్థలు) ఇన్‌చార్జిగా కొనసాగుతూ ఉన్నారు. అయితే మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా ఫైజాన్ ఆహ్మద్ (స్థానిక సంస్థలు) నియమితులై బాధ్యతలు చేపట్టారు.ఇక జిల్లాకు నూతన అదనపు కలెక్టర్‌గా ఫైజాన్ ఆహ్మద్ విచ్చేసి బాధ్యతలు చేపట్టటంతో, ఇక ఆమె జిహెచ్ఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా రాధికగుప్తా కొనసాగనున్నారు.

## మారుమూల ప్రాంతాలకూ బ్యాంకింగ్

### పోస్టల్ సేవా కార్యక్రమంపై అవగాహన

**శామీర్‌పేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు-పోస్టల్ సేవా కార్యక్రమాలపై, పొదుపు పలు అంశాలపై శామీర్‌పేట పోస్ట్‌మాస్టర్ రాజీవ్‌కుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం శామీర్‌పేటలో పోస్టా ఆఫీస్ వారి ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ సేవా కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. శామీర్‌పేట పోస్టా ఆఫీస్ వారి ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా శామీర్‌పేట పోస్ట్‌మాస్టర్ రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ పోస్టాఫీస్‌లో గల పొదుపు ఖాతాలు అయినా సుకన్య సమృద్ధి ఖాతా, రికరింగ్ డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్, కిసాన్ వికాస్‌పత్ర, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, తపాలా జీవిత బీమా, టైమ్ డిపాజిట్స్, సీనియర్ సిటిజిన్ సేవింగ్స్ స్కీమ్, ఆటల్ పెన్షన్ యోజన, పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై, ఇన్సురెన్స్ పథకాలు, హెల్త్ ఇన్సురెన్స్, ఇండియా ఫోస్ట్ పేమెంట్ బ్యాంకింగ్ తదితర సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామీణ మారుమూల ప్రాంతాలకు డోర్‌స్టెప్ బ్యాంకింగ్, ఆధార్ సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (జీవన్‌ప్రమాణ్), వంటి సామాజిక కేంద్రిత సేవలను అందిస్తూ చివరి మైలు కనెక్టివిటిని నిర్ధారిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బందితో పాటు గ్రామ నాయకులు యాస్కి శంకర్‌గౌడ్, డిజి సాయిలుగౌడ్, వంగ భూమిరెడ్డి, బుర్కా వెంకటేశ,బోయిని శివ, బాబు, జ్యోతి, పోస్ట్‌మాస్టర్ రాజీవ్‌కుమార్, పోస్టల్ సిబ్బంది, ప్రణయ్, ప్రశాంత్, రణదీప్, మదర్‌వలి, వివిధ గ్రామాల బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోస్టల్ అధికారి రాజీవ్‌కుమార్

## వికారాబాద్ కలెక్టర్‌గా దీపక్ తివారి

### ప్రతీక్‌జైన్ నారాయణపేట్‌కు బదిలీ

**వికారాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ బదిలీ కాగా, ఆయన స్థానంలో నూతన కలెక్టర్‌గా దీపక్ తివారికి పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన ప్రతీక్‌జైన్ నారాయణపేట్ జిల్లాకు బదిలీ కాగా, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దీపక్ తివారికి జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ వికారాబాద్ జిల్లాకు బదిలీ చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన కలెక్టర్ గా దీపక్ తివారి త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



దీపక్ తివారి



అభినందిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

## డిఆర్‌ఓ హరిప్రియకు పదోన్నతి..

### మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్‌గా బదిలీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిఆర్ఓ హరిప్రియకు పధోన్నతి లభించి ఆమె మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో డిఆర్‌ఓకు పధోన్నతి లభించి బదిలీపై వెళుతుండటంతో కలెక్టర్ మనుచౌదరి పూలమొక్కను అందజేసి శాలువా కప్పి సన్మానించి అభినందించారు.

## డేటా ఎంట్రీ ప్రక్రియ తనిఖీ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** వీధి దీపాల పర్యవేక్షణకు సంబంధించి డేటా ఎంట్రీ నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. ఘట్‌కేసర్ సర్కిల్‌లో గురువారం ఆయన ఎస్‌ఎల్‌ఎంఎస్ డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు.
స్వచ్ఛ ఆటోల ద్వారా వంద శాతం చెత్త సేకరణపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. డేటా ఎంట్రీ నిర్వహణ విధానాన్ని స్వయంగా పరిశీలించి ఒక నమో దు ప్రక్రియను ధృవీకరించారు.

## కొడంగల్ శ్రీవారి ఆలయంలో ఉత్సవమూర్తులు మాత్రమే దర్శనం

### నూతన ఆలయ నిర్మాణ అయ్యే వరకూ ఇంతే..

### ఘనంగా ముగిసిన బాలాలయ ప్రతిష్టాపన

**కొడంగల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర దేవాలయంలో టిటిడి అర్చక బృందం అధ్వర్యంలో 4 రోజుల పాటు కొనసాగిన బాలాలయ ప్రతిష్టాపన మహోత్సవం చివరి రోజు మహాపూర్ణాహుతితో భక్తుల కొలాహలం మధ్య వైభవంగా ముగిశాయి. గురువారం ఆలయ మర్యాదలతో ప్రధానాచార్యులు, అర్చకులు యాగశాల స్వాగతం నిర్వహించారు. అనంతరం యాగశాలలో పుణ్యాహవచనము, ఆగ్ని ప్రణయనం, ఉక్తహోమము, మహా పూర్ణాహుతి, బాలాలయ ప్రవేశం, బాలాలయ ప్రతిష్ట, ఆశీర్వచనం, అర్చక బహుమానము, బాలాలయంలో నిత్య కైంకర్యములు, నిత్య హోమము కార్యక్రమాలను టీటీడీ అర్చక బృందం శ్రీవైఖానస ఆగమ ప్రకారంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలు వేదమంత్రోచ్ఛరణ, మంగళవా యిద్యాల నడుమ సాగి చివరగా మహా మంగళహారతి, తీర్థప్రసాద వితర ణతో బాలాలయ ప్రతిష్టా కార్యక్రమాలు భక్తుల గోవింద నామస్మరణల మధ్య ముగిశాయి. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ నూత న ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు భక్తులకు ఉత్సవమూర్తుల దర్శనం మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. శ్రీవారి ఆలయంలో బాలాలయ ప్రతిష్ట మహోత్సవం చివరి రోజు కడా ప్రత్యేక అధికారి వెంక ట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ వైస్‌చైర్మేన్ శంకర్‌నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ వాణిశ్రీమధుసుదన్ యాదవ్, కోట్ల యాదగిరి, ఆర్.రాహుల్‌యాదవ్, మహేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరు హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.



బాలాలయంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

## 1 నుంచి యువజన ఉత్సవాలు : అదనపు కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన యువజనోత్సవాల గోడ పత్రికను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఆ ఫోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగ యువత పోరాడాలని, స్టాఫ్ డ్రగ్స్-స్టార్ట్ స్పోర్ట్సు ఉత్సవాలలో యువత భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న యువజన ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ మాధకద్రవ్యాల పట్ల విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రీడలలో పాల్గొని అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐవైఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంధ్ర, ఏఐవైఎఫ్‌మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుంచి 23వరకు స్టాప్ డ్రగ్స్, స్టార్ట్ స్పోర్ట్సు పేరుతో యువజనోత్సవాలనునిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు, రక్తదాన శిబిరాలు, యువ కవి సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు సందేశాల వంటి కార్యాక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే యువత ఈ నెంబర్ 9347279087ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, రాజ్‌కుమార్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.





పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

## జూబ్లీహిల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం

**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో నలుగురు కార్మికులు సురక్షితంగా బయటపడ్డారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 36లో కొద్ది రోజుల ముందు వరకు మంగళగౌరి వస్త్ర దుకాణం కొనసాగేది. ఇటీవలే ఆ దుకాణాన్ని మూసివేయడంతో మరో వస్త్ర దుకాణాన్ని తెరిచేందుకు బోర్డును ఏర్పాటు చేశారు. కాగా మంగళగౌరి ఉన్న సమయంలో దుకాణం ముందు ఆలయ తరహాలో సెట్టింగ్ ఏర్పాటుచేసి ముందు ధ్వజ స్థంబాన్ని ఏర్పాటుచేశారు. అయితే గురువారం ఉదయం ఈ భవన సముదాయంలో వెల్డింగ్, విద్యుత్ మరమ్మతుల పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే అకస్మాత్తుగా విద్యుదా ఘాతం ఏర్పడి మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే ఒక్కసారిగా భవనం మొత్తం మంటలు వ్యాపించి భవనం ముందు ఫైబర్‌తో తయారుచేసిన ఆలయ నమూనాకు అంటుకున్నాయి. అగ్నిమాపక శాఖ, హైడ్రా డీఆర్ఎఫ్, పోలీసులు వేగంగా స్పందించడంతో ప్రాణనష్టం సంభవించలేదు.

### సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటాం
### : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



గాయిత్రినగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీల కాలనీల సమస్యలపై ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావును కలిసిన సంక్షేమ సంఘాల నాయకులు.

**యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం తమ మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం గాయిత్రినగర్ డివిజన్‌కు సంబంధించిన అన్ని సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. బస్తీల కాలనీలలో డ్రైనేజీ సమస్యలు, రోడ్లు, వీధి దీపాలు, తాగు నీటి కొరత, పారుశుధ్య సమస్యలు వంటి అంశాలను సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయలతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, నాగుల సత్యం, జాహేద్ షరీఫ్, జావేదుద్దీన్, కృష్ణారావు, బొల్లు శ్రీనివాసరావు, రోణంకి జగన్నాథం, శ్రీనివాసరెడ్డి, ధనరాజ్, మల్లేష్, అంకిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### మౌనిక హంతకులను కఠినంగా శిక్షించాలి



జగద్గిరిగుట్టలో కోవత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో చాకలి కుటుంబానికి చెందిన వారు గుడిలోకి వచ్చి ఇచ్చిన డబ్బులకు రసీదు అడిగితే మమ్మలనే అడుగుతారా అని చెప్పి దాడి చేసి 2 నెలల పాప మౌనిక మరణానికి కారణమయ్యారని, దానికి కారణమైన ముఖ్యమైన వారిని నేటి వరకు అరెస్ట్ చెయ్యకపోవడం దారుణమని రజక సంఘం నాయకులు విట్టల్ అన్నారు. కుల దూరహంకారంతో రెచ్చిపోవడం అనగరికమని, రేవంత్ రెడ్డి బీసీ బంధువు అని చెప్పి ప్రగల్భాలు పల్కడం తప్ప నిజం కాదని దానిని నిరూపించుకోవాలంటే వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రజక సంఘం నాయకులు విట్టల్ నాయకత్వం వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీనియర్ నాయకులు ఏసురత్నం, రజక సంఘం నాయకులు భాస్కర్, నాగరాజు, చంద్రిమౌళి, సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్ సతీష్ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్, రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబులు పాల్గొన్నారు.

### సంజీవ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభనాకి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

**జీడిమెట్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** 125 గాజులరామారం డివిజన్ పి.పి.నగర్‌లో నూతనంగా నిర్మించిన సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలను తొలగిస్తూ అభయానిచ్చే దైవం ఆంజనేయస్వామి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలన్నారు. దేవాలయ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయడానికి కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు, పి.శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్, వివేక్, వెంకట్ రెడ్డి, భీమేశ్వర్ రావు, బాబా, నాయుడుస్ శ్రవణ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, ఆంజనేయులు, బోయిని మహేష్, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దండుగుల నవీన్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, శివా నాయక్ పాల్గొన్నారు.

### సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సన్మానం



భరత్ ప్రసాద్ దూబేని, వారి సతీమణి రాణిబాయి దూబేలను సన్మానిస్తున్న కౌన్సిల్ సభ్యులు

**సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఎస్సార్ నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గత వారం నిర్వహించిన మూడు రోజుల ఆధ్యాత్మిక విహార యాత్ర విజయవంతంగా పూర్తయింది. ఈ యాత్రకు అధ్యక్షులు భరత్ ప్రసాద్ దూబే పూర్తి సహకారం అందిస్తూ, యాత్రికులకు సమగ్ర మార్గనిర్దేశనం చేసి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. యాత్ర సాఫల్యాన్ని పురస్కరించుకుని కౌన్సిల్ సభ్యులు భరత్ ప్రసాద్ దూబేని, వారి సతీమణి రాణిబాయి దూబే దంపతులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ యాత్రను చక్కగా సమన్వయం చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

### ఘనంగా కోదండ రామస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి సమేత కోదండరామ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గత నాలుగు రోజులుగా ఆలయ ప్రాంగణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. గురువారం ఉదయం నుండి ఆలయ ప్రాంగణంలో వేద పారాయణం కలశారాధనలు ద్వారా తోరణా ధ్వజ కుంభ ఆరాధనలు కలన్యాస హోమం ప్రాణాది దశ వాయున్యాస హోమం ఘర్తనాష్యం రత్న స్థాపన యంత్రస్థాపన తదితర కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయస్వామి, గణపతి స్వామి, శివలింగ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. సాయంత్రం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ, కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, హర్షణ పల్లి దామోదర్ రావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ముషీరాబాద్‌లో ముందస్తు సందడి

**-బాస్‌ల మెప్పు కోసం గన్‌మెన్‌లుగా మారుతున్న నేతలు!**

**చిక్కడపల్లి ఫిబ్రవరి 26 ( ప్రభాతవార్త ) :** జిహెచ్ఎంసి ఎన్నికల నగారా ఇంకా మోగకముందే, ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. డివిజన్ ల వారీగా ప్రధాన పార్టీల నేతలు టికెట్ వేటలో పడ్డారు. ముఖ్యంగా అధికార ప్రతిపక్షాల మధ్య పోటీ కంటే, పార్టీలో అంతర్గతంగా టికెట్ దక్కించుకోవడానికి జరుగుతున్న పోటీ ఇప్పుడు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఇందులో ముందువరుసలో బిఆర్ఎస్ శ్రేణులున్నారు. బిఆర్ఎస్ పార్టీలో టికెట్ ఆశావహుల సంఖ్య భారీగా ఉంది. స్థానిక శాసనసభ్యుడు ముఠా గోపాల్, ఆయన కుమారుడు ముఠా జయసింహ చుట్టూ ఇప్పుడు ఆశావహుల సందడి కనిపిస్తోంది. తండ్రీ కొడుకులిద్దరూ నియోజకవర్గంలో ఏ చిన్న కార్యక్రమానికి వెళ్లినా, పెళ్లిళ్లకు హాజరైనా వారి వెంటే ఉంటూ తమ భక్తిని చాటుకుంటున్నారు అనుచరులు. ఈ పోటీ ఎంతలా ఉందంటే, ముఠా గోపాల్‌ను ప్రసన్నం చేసుకునే క్రమంలో కొందరు నేతలు తమ హోదాను కూడా మరిచిపోతున్నారు. ఎమ్మెల్యే వెంటే ఉంటూ వారికి రక్షణగా వ్యవహరించడం, అధికారిక గన్‌మెన్ల కంటే యాక్టివ్‌గా ఉంటూ జనాలను పక్కకు నెట్టడం, ఎమ్మెల్యే కారు దిగగానే చుట్టూ భద్రతా వలయంలా ఏర్పడటం, ఒక రకంగా చెప్పాలంటే, అసలైన గన్‌మెన్లకు పనే లేకుండా ఆశావహులే ఆ బాధ్యతను భుజానికెత్తుకుంటున్నారు. "బాస్ కంట పడితేనే కదా.. రేపు సీటు సంగతి తేలేది" అన్న చందంగా వారి తీరు ఉంది. వార్డుల విభజన, రిజర్వేషన్లు ఎలా ఉన్నా, ముందుగా అధిష్టానం వద్ద మార్కులు కొట్టేయాలని ఆశావహులు భావిస్తున్నారు. అందుకే ఎమ్మెల్యే ప్రోగ్రాం ఏదైనా సరే, అక్కడ వందమంది అనుచరులతో ప్రత్యక్షమై తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. ముషీరాబాద్‌లోని అన్ని డివిజన్ల నుంచి ఇదే తరహా పోటీ కనిపిస్తుండటంతో, రాబోయే రోజుల్లో ఈ ఖిమెప్పుఖి పొందే కార్యక్రమాలు ఇంకా ఎన్ని వింత పోకడలకు దారి తీస్తాయో చూడాలి. రాబోయే ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవాలంటే కేవలం ప్రజాబలం ఉంటే సరిపోదు, అధినాయకత్వం దృష్టిలో పడటం కూడా ముఖ్యమని ఆశావహులు భావిస్తున్నారు. అందుకే ఏ కార్యక్రమం జరిగినా వందలాది మంది అనుచరులతో హాజరై తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. రిజర్వేషన్ల లెక్కలు ఇంకా తేలకముందే, ముందస్తుగా తమ ఉనికిని చాటుకోవడానికి ఈ 'విధేయత రాజకీయం' తప్పనిసరి అని విశ్లేషకులు భావిస్తున్నారు.

**నీడలా వెన్నాడుతూ..**

ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఉదయం నివాసం నుంచి బయటకు వచ్చిన సమయం నుండి, తిరిగి రాత్రి ఇంటికి వెళ్లే వరకు ఆశావహులు ఆయనను నీడలా వెన్నాడుతున్నారు. ఆయన నియోజకవర్గంలో ఏ గల్లీకి వెళ్లినా, ఏ చిన్న కార్యక్రమంలో పాల్గొన్నా తమ ఉనికిని చాటుకోవడానికి పోటీ పడుతున్నారు. ఎమ్మెల్యే కంటపడితేనే భవిష్యత్తు ఉంటుందన్న ఆరాటంతో సొంత పనులను సైతం పక్కన పెట్టి మరీ ఖిముఠాఖి సేవలో తరిస్తున్నారు.

**విధేయత చాటుకునేందుకు పాట్లు!**

ఎమ్మెల్యే కార్యక్రమాలకు వెళ్లినప్పుడు ఆయనకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడం, జనాన్ని నియంత్రించడం, ప్రోటోకాల్‌తో సంబంధం లేకుండా అతిగా స్పందించడం వంటివి ఇప్పుడు నియోజకవర్గంలో చర్చకు దారితీస్తున్నాయి. ఎమ్మెల్యే కారు దిగకముందే డోర్ తీయడం దగ్గర నుండి, ఆయన వెంట నడుస్తూ 'మేమున్నాం' అని చాటుకోవడం వరకు ప్రతి విషయంలోనూ నేతల మధ్య పోటీ నెలకొంది. ఈ అతి విధేయతను చూసి సామాన్య కార్యకర్తలు ముక్కున వేలేసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రసన్న రాజకీయాలు ఏ తీరానికి చేరుతాయో చూడాలి.

## ముషీరాబాద్ గులాబీ కోటలో.. ఉద్యమ కెరటాల హోరు!

### కార్పొరేటర్ల బరిలో మేం సిద్ధం..
### ముఠా జైసింహాకు ఉద్యమకారుల విన్నపం



ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తనయుడు, యువనేత ముఠా జైసింహాను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

**చిక్కడపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త ) :** తెలంగాణ మలిదశ ఉద్యమ సెగల్లో కాలి, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ముషీరాబాద్ ఉద్యమకారులు ఇప్పుడు ప్రజాక్షేత్రంలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి తమకు కార్పొరేటర్లుగా పోటీ చేసే అవకాశం కల్పించాలని ఉద్యమకారుల దండు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తనయుడు, యువనేత ముఠా జైసింహాను కోరింది. గురువారం భారీ సంఖ్యలో తరలివచ్చిన ఉద్యమకారులు జైసింహాను మర్యాదపూర్వకంగా కలిసి, తమ మనోగతాన్ని వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ భావోద్వేగాన్ని ప్రకటిస్తూ.. "నాడు స్వరాష్ట్ర సాధన కోసం లాఠీ దెబ్బలు తిని, జైలు గోడల మధ్య నలిగిన చరిత్ర మాది. పదవుల కోసం కాకుండా, ప్రజల సేవ కోసం నిరంతరం శ్రమిస్తున్నాం. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమైన ఉద్యమకారులకు ఈసారి టికెట్లు ఇస్తే, పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయం." తమ విన్నపాన్ని పార్టీ అధిష్టానం మరియు ముఖ్య నాయకుల దృష్టికి తీసుకెళ్లి, ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేయాలని వారు ముఠా జైసింహాను వేడుకున్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, ఉద్యమకారుల సేవలను పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సీనియర్ ఉద్యమకారులు కల్వ గోపి, రేషం మల్లేష్, అజయ్ ముదిరాజ్, సిరిగిరి శ్యామ్, నేత శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, బిక్షపతి, జోగేందర్, వేణు యాదవ్, బాలరాజ్, దేవయ్య, చంద్రశేఖర్ యాదవ్, వంశీ చింతకింది, మందుల నరసయ్య, విట్టల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

### పసిపాప మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి : సీఐటియూ



గోల్నాక లేబర్ అడ్డాలో నిరసన కార్యక్రమం చేపట్టిన సీఐటియూ నేతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల పసిపాపను కాళ్లతో తన్ని, పాప మృతికి కారణమైన అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలని సీఐటియూ నగర ఉపాధ్యక్షులు జి.రాములు డిమాండ్ చేశారు. గురువారం గోల్నాక లేబర్ అడ్డాలో సిఐటియూ అంబర్‌పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరై రాములు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి, 75 సంవత్సరాలు పూర్తి అయినపనపటికీ, ఇంకా దేశంలో కుల వివక్ష, అంటరానితనం విలయతాండవం చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చాక, ఇటువంటి ఘటనలు పెరిగిపోయాయని ఆరోపించారు. గుళ్లోకి మేము ఎందుకు రాకూడదని ప్రశ్నించిన పాపానికి, వారిని బూతులు తిడుతూ, కాళ్లతో తన్నుతూ, చివరకు పసిపాప చావుకు కారణమయ్యారంటే మనం ఎటువంటి సమాజంలో ఉన్నామో అర్థమవుతోందన్నారు. బాధితులు న్యాయస్థానాల్లో, చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, పోలీస్‌స్టేషన్‌కు వెళితే, పోలీసులు కూడా బాధితులపైనే కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేస్తూ, పెత్తందారుల పక్షాన నిలబడి, వారికి కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్నాక నాయకులు సాయిలు, సహదేవు, రేణుక, శోభ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

### వీర్ సావర్కర్ నిజమైన దేశ భక్తుడు : దాసి నాగరాజు



వీర్ సావర్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాగరాజు

**నిజాంపేట్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** భారత స్వాతంత్ర్య ఉద్యమం లో పాల్గొన్న కొంతమంది నాయకులు సకల సౌకర్యాలు జైలులో అనుభవించిన సమయంలో అండమాన్ జైలులో 10 సంవత్సరాలు అత్యంత కఠిన కారాగార శిక్ష అనుభవించిన నిజమైన భారత స్వాతంత్ర సమరయోధుడు వినాయక దామోదర్ సావర్కర్ అని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు తెలిపారు. గురువారం వీర్ సావర్కర్ వర్ధంతి సందర్భంగా కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ దాసి నాగరాజు వీర్ సావర్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి కమలాకర్, భవాని, సుధారాణి, సుహర్షిని, ప్రేమ్ సాయి, నిహారిక, మణికంఠ పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా మంద మకరంద్



**త్తాపూర్ ఫిబ్రవరి26, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా మంద మకరందు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన అనురాగ్ జయంతి యాదాద్రి కలెక్టర్‌గా వెళ్లడంతో గురువారం రాజేంద్రనగర్‌లోని జోనల్ కార్యాలయంలో ఆయన మంద మకరందు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు రాజేంద్రనగర్ డీసీ సురేందర్ రెడ్డి, అత్తాపూర్ డీసీ సమ్మయ్యలు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ...విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక ఉద్యోగి భాధ్యతయు తంగా పని చేయాలని తెలిపారు.

### ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
### గాంధీనగర్ ట్రాఫిక్ సిఐ వెంకట్‌రెడ్డి



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ డి.వెంకట్‌రెడ్డి

**ముషీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గాంధీనగర్ ట్రాఫిక్ సిఐ డి.వెంకట్‌రెడ్డి సూచించారు. రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా గురువారం ఇందిరాపార్కు చౌరస్తాలో గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో వాహనదారులకు, ఫుట్‌పాత్ వ్యాపారులకు, పాదచారులకు అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం సేవించి, వాహనాలు నడపటం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితులలో వాహనాలు నడిపే అవకాశం ఇవ్వకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఏకాగ్రతతో వాహనాలు నడిపితే, రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఇద్దరికి మించి ద్విచక్రవాహనాలపై ప్రయాణించకూడదని, వాహనాలు నడిపేవారు అన్ని జాగ్రత్తలూ తీసుకుని, తోటి వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. ట్రిబుల్ రైడింగ్ చేసినా, హెల్మెట్ లేకుండా వాహనం నడిపినా, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా కారు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పెంటాగౌడ్, సిబ్బంది శివ, వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

### నాగ్‌నాథ్ మాశెట్టికి సత్కారం

**చార్మినార్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** పాతబస్తీ కోకరివాడి ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, తెలంగాణ బసవ కేంద్రం అధ్యక్షులు నాగ్‌నాథ్ మాశెట్టి గత ఎన్నో ఏళ్లుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గురువారం జరిగిన కార్యక్రమంలో నాగ్‌నాథ్ మాశెట్టి, జగదేవి మాశెట్టి దంపతులను బాల్కి హీరేమఠం పీఠాధిపతి మహాఘువ చక్రవర్తి శ్రీ గురు బసవ పట్టదేవరు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హీరేమఠం సంస్థాన్ కార్యదర్శి శ్రీ మహాలింగ స్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

### నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యకు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే కారణం : ఆకుల సతీష్



డంపింగ్ శాటిలైట్ ట్రాన్స్‌ఫర్ సెంటర్‌ను సందర్శించిన ఆకుల సతీష్

**నిజాంపేట్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** నిజాంపేట్ డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్త సమస్యకు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణే ప్రధాన కారణమని స్థానిక నాయకుడు ఆకుల సతీష్ ఆరోపించారు. సమస్య రోజు రోజుకు తీవ్రరూపం దాల్చి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన సుమారు 2000 టన్నుల చెత్తను తక్షణమే తరలించేందుకు రోజుకు కనీసం 50 లారీలను వినియోగించాలని, రోజుకు కనీసం 200 టన్నుల చెత్త తరలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకుడు డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్‌లో హిటాచీల సహాయంతో చెత్తను ఒక వైపుకు తరలించి, ప్రతిరోజూ వచ్చే ఆటోలు సులభంగా లోపలికి వెళ్లే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య తీవ్రరూపం దాల్చడానికి కారణమైన డిప్యూటీ కమిషనర్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు చేపట్టేందుకు జగద్గిరిగుట్ట డంపింగ్ శాటిలైట్ ట్రాన్స్‌ఫర్ సెంటర్‌ను సందర్శించినట్లు తెలిపారు. సమస్యల వివరాలు, సూచించిన పరిష్కారాలతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ సమస్యను అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

### వైభవంగా పంచముఖ ఆంజనేయ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంభాభిషేకం



ఆలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కుంభాభిషేక మహోత్సవాలు నిర్వహిస్తున్న వేదపండితులు

**చిక్కడపల్లి ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ నందు కొలువుదీరిన పంచముఖ ఆంజనేయ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం గురువారం ఆధ్యాత్మిక శోభతో పులకించింది. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పరివార సహిత శివాలయ నవగ్రహ పునఃప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవాలు గురువారం ఆలయం ధర్మాధికారి కళా విఎస్ జనార్దన మూర్తి నేతృత్వంలో అత్యంత వైభవంగా ముగిశాయి. వేద మంత్రాల సాక్షిగా..ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన గురువారం ఉదయం నుంచే ఆలయ ధర్మాధికారి కళా వి.ఎస్. జనార్దన మూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా క్రతువులను నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ మహాపూర్ణాహుతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ప్రధాన ఘట్టాలైన ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా విగ్రహాలకు ప్రాణకళను చేకూర్చే ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని ఆగమశాస్త్ర విధివిధానాల ప్రకారం నిర్వహించారు. కుంభాభిషేకం ఉత్సవాల్లో అత్యంత ప్రధాన ఘట్టమైన కుంభాభిషేకం, కలశాభిషేకం కార్యక్రమాలను కనులపండువగా జరిపారు. పవిత్ర జలాలతో కలశాలకు అభిషేకం చేస్తుండగా భక్తుల జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

### వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైన అయ్యప్పస్వామి దేవాలయం



**యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** బోరబండ ఎస్ఆర్ఆర్ పురం సైట్2లోని మల్లన్న స్వామి ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయ 18వ వార్షిక మహోత్సవాలు ఈ నెల 27 శుక్రవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉదయం 4 గంటలకే శుప్రభాత సేవ, 5 గంటలకు శ్రీ లక్ష్మిగణపతి హోమం, 9 గంటలకు 108 కళశాలతో స్వరాభిషేకం, మ.12.30 గంటలకు అన్నప్రసాద కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు దీపారాధన, సా.6.30 గంటలకు పడిపూజ మహోత్సవం, భజన(శ్రీ సాయి మణికంఠ భజనా మండలి వారిచే) రా.9 గంటలకు పడి ప్రజ్వలణ నిరాజనం,మంత్రపుష్పం, రాత్రి 9.30 గంటలకు హరిహారసనం అనంతరం అల్పాహారం పూజా కా ర్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్ పేర్కొన్నారు.

### కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌గా
### పర్మర్ పింకేష్ కుమార్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ అధికారిగా ప్రభుత్వం నియమించిన పర్మర్ పింకేష్ కుమార్ లలిత్‌కుమార్ నూతనంగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కుత్బుల్లాపూర్ జోనల్ జోనల్ అధికారిగా విధులు నిర్వరిస్తున్న గౌతమ్‌కుమార్ ఝును జనగాం జిల్లా కలెక్టర్‌గా బదిలీచేస్తూ ప్రభుత్వం సాధారణ బదిలీలలో భాగంగా ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటివరకు జనగాంజిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పర్మర్‌పింకేష్ కుమార్ లలిత్‌కుమార్‌ను కుత్బుల్లాపూర్ జోనల్ అధికారిగా నియమించారు. కొత్తజోనల్ కమిషనర్ బాధ్యయతలను స్వీరించిన అనంతరం ప్రస్తుత ప్రాజెక్టులపై సమీక్షచేస్తారు. ఇలాంటి పరిపాలనా మార్పులు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) అభివృద్ధికి మరింత దోహదంచేసే అవకాశాలు మరెన్నోఉంటాయని భావిస్తున్నాయి. సాధారణ బదిలీలలో భాగంగా ఈ పరిణామాలు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో ఎంతో ప్రభావాన్ని చూపేఅవకాశం వుంది. ఇప్పటివరకు కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ (ఐఎఎస్)గా విధులు నిర్వర్తిస్తున్న సందీప్‌కుమార్‌ఝాను కొత్తగా జనగాంజిల్లా కలెక్టర్‌గా బదిలీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కుత్బుల్లాపూర్‌జోన్‌లో మౌళిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వాహణ, పటణ ప్రణాళికా అంశాలతోపాటు ప్రభుత్వపరంగా తీసుకునే అనేక అంశాలలో సర్మర్ పింకేష్‌కుమార్ దళత్‌కుమార్ తనదైన ముద్రవేసి జోనల్ విభాగాన్ని పరుగులు పెట్టించాల్సిన అవసరంపై ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

### శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో
### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూజలు



శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మ వారి దేవాలయంలో పూజలు చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.

**బేగంపేట ఫిభ్రవరి 26, ప్రభాతవార్త** శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ ఆవుల మందలో జరుగుతున్న శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం పున; ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఎంతో పవిత్రంగా పూజించే శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మ వారంటే ఎంతో మంది భక్తులు అమ్మ వారిని పూజిస్తారని, ఆలయ నిర్వహకులు ఇలాంటి మహోన్నత కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళీ జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్, రాంగోపాల్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్లు చీరె సుచిత్ర శ్రీకాంత్, కొంతం దీపిక, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు చీరె శ్రీకాంత్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నెమలి ఆనంద్(నందూ), డివిజన్ అధ్యక్షుడు సందీప్ వర్మ, సీనియర్ నాయకుడు ఎస్.ఆర్.మల్లేష్, వజనాల దయానంద్ రావు, ఆకుల ప్రతాప్, ప్రవీణ్ సూర్యవంశీ, మదన్‌పులి, గోపి కిషన్, నరేంద్రపాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

### 28న ద్విముఖ ఆంజనేయునికి ప్రత్యేక పూజలు

**చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** చాంద్రాయణగుట్ట బాలాపూర్ రోడ్డు హనుమాన్‌బండ శ్రీ ద్విముఖ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఉదయం 9.30 గంటలకు గణపతి పూజ, పుణ్యావాచనం, దేవాలయ సంప్రోక్షణ, 10.30గంటలకు స్వామి వారికి మహా పంచామృతాభిషేకం, సింధూర లేపనం, ఆకుపూజ, మహా హారతి, 11.30గంటలకు మన్యుసూక్త శాంతి హోమం, పూర్ణాహుతి, మధ్యాహ్నం ఒంటి గంటకు మహా నైవేద్యం, అన్నప్రసాద వితరణ ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై హనుమ అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది. కాగా ఈనెల 24వ తేదీన దుండగులు ఆలయం తాళాలు పగుల గొట్టి గర్భగుడిలోని స్వామి వారి విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేసిన విషయం తెలిసిందే.

### సిపిఐ తమిళనాడు నేత నల్లకన్నుకు నివాళి



నల్లకన్ను బ్యానర్‌కు నివాళులు అర్పిస్తున్న సిపిఐ నేతలు వి.ఎస్.బోస్, బి.వెంకటేశం తదితరులు

**సైఫాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కమ్యూనిస్టు నేత, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు నల్లకన్ను మృతికి సిపిఐ నేతలు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన నల్లకన్ను బ్యానర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, ఎఐటియుసి గౌరవ అధ్యక్షుడు వి.ఎస్.బోస్, కార్యదర్శి బి.వెంకటేశం తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వి.ఎస్.బోస్ మాట్లాడుతూ తమిళనాడులోని సిపిఐ అగ్రనాయకుడు నల్లకన్ను అని, ఆయన నమ్మిన సిద్ధాంతాల కోసం 7 దశాబ్దాలకు పైగా కృషి చేశారని, నిడంబరానికి నిలువెత్తు ఆదర్శమైన నాయకుడని కొనియాడారు. ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నల్లకన్ను జీవితాన్ని కమ్యూనిస్టులు ఆదర్శంగా తీసుకుని ఆయన అశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అశోక్, జంగయ్య, ఎం.నర్సింహ్మా, ఎం.క్రిష్ణ, బాబు, మురళి, ఇంద్రసేనా పాల్గొన్నారు.

### బిల్డర్‌ను బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**అల్వాల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కోటి రూపాయలు ఇవ్వాలని బిల్డర్‌ను బెదిరించిన వ్యక్తిపై అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన రాయల మోహన్ రావు రియల్ వ్యాపారంలో ఉన్నారు. హస్మత్‌పేట్‌లోని సాయి సాగర్ ఎన్‌క్లేవ్‌లోని 863 గజాలు స్థలాన్ని అపార్ట్‌మెంట్ నిర్మాణం కోసం 15.08.2024న శివ ప్రసాద్ సింగీతం, మీనాక్షి సింగీతంలతో డవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జీపీఏ చేసుకోవడం జరిగింది. 2025లో అపార్ట్‌మెంట్ నిర్మాణం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో 27.01.2026 మధ్యాహ్నం సిక్ విలేజ్‌లో నివాసించే జె.రఘురాజు తన అనుచరులుతో నిర్మాణ ప్రాంగణానికి వచ్చాడు. బిల్డర్‌ను కలవాలని సూపర్‌వైజర్‌కు చెప్పాడు. అనంతరం బిల్డర్‌ను కలిసిన అతను కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసాడు. కోటి ఇవ్వకుంటే ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని వ్యాపారానికి నష్టం కలిగిస్తానని బెదిరించాడు. బ్లాక్ మెయిలింగ్‌కు బిల్డర్ మోహన్ రావు లొంగలేదు. ఎస్ఎస్‌విటివి5 అనే యూట్యూబ్ ఛానెల్‌లో తన ప్రాజెక్టుపై తప్పుడు సమాచారంతో వీడియో అప్‌లోడ్ చేసినట్లు బిల్డర్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇదే విషయమై యూట్యూబ్‌కు ఆయన సమాచారం ఇవ్వడం జరిగింది. ప్రజలులో ఆపోహలు, అనుమనాలు రేకెత్తించి ప్రాజెక్టును ఇబ్బందులు గురి చేయడానికి రఘురాజు ప్రయత్నించాడు. సంబంధిత స్థలంపై ఎటువంటి హక్కులు లేక పోయినా బెదిరింపులకు పాల్పడడంతో పాటుగా తన ఆస్తిలోకి అక్రమ ప్రవేశంపై చర్యలు తీసుకోవాలని బిల్డర్ అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రఘురాజుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



తమిళ గాంధీ నల్లకన్ను మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ సిపిఐ రాజేంద్రనగర్ మండల ఆధ్వర్యంలో ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు, మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, తదితరులు



ఎంపి ఆర్ కృష్ణయకు ఆహ్వాన పత్రం అందిస్తున్న నాయకులు

## బ్రహ్మోత్సవాలకు ఆర్ కృష్ణయ్యకు ఆహ్వానం

**తలకొండపల్లి, ఫిబ్రవరి 26 ,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను ఆహ్వానించారు. గురువారం నాడు హైదరాబాదులోని ఆయన ఇంటిలో కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అనేక గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఈ బ్రహ్మోత్సవాలకు ప్రజలు హాజరవుతారని, మీరు తప్పకుండా రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్ మాజీ ఎంపిటిసి కడేమోని రవి, నాయకులు మద్దూరు సత్యం, మన రాము తదితరులున్నారు.



చీపునుంతల అండర్ డ్రైనేజ్ ప్రారంభిస్తున్న సర్పంచ్ లక్ష్మమ్మ

## అండర్ డ్రైనేజ్ ప్రారంభిస్తున్న సర్పంచ్

**తలకొండపల్లి, ఫిబ్రవరి 26 ,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులను గురువారం నాడు గుజ్జుల లక్ష్మమ్మ ప్రారంభించారు. గ్రామంలోని మూడో వార్డులో అండర్ డ్రైనేజీ లేకపోవడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, వర్షాకాలంలో దోమలు ఈగలతో బిడ్డలు అనేక రోగాలబారిన పడేవారు అన్నారు. వారి సౌకర్యార్థం అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్, ఉప సర్పంచ్ గుమ్మడి రాజు, కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యులు రాజు, శారద ,అంజమ్మ, గ్రామస్తులు వెంకటరాజు రెడ్డి రామచంద్రారెడ్డి శ్రీశైలం గౌడ్ చెన్నయ్య రమేష్ మల్లయ్య యాదగిరి గణేష్ శివ సాయినాథ్, జంగయ్య చెన్నయ్య గోపాల్ తదితరులున్నారు.



మంచి నీటి సంపు పై ఇనుప గ్రిల్ ఏర్పాటు చేసిన దృశ్యాలు.

## మ్యానువల్ సంప్ పైకప్పు ఏర్పాటు

### సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపిన తాండవాసులు

**నందిగామ, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:** నందిగామ మండలం సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాటిగడ్డతాండ బస్‌స్టాప్ ముఖద్వారంలో ఉన్న ప్రమాదకర మూత లేని సంపు పై సర్పంచ్ గబ్రుచౌహాన్ ఇనుప గ్రిల్ ఏర్పాటు చేయించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటి సరఫరా కోసం తవ్వించిన సంపు పైకప్పు లేక ప్రమాదకరంగా మారింది. ప్రతినిత్యం బస్సులకోసం నిరీక్షి ంచే ప్రయాణికులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తూ ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనకు గురయ్యేవారు. ఈ సమస్యను సిడితండా 1,2 వ వార్డు సభ్యులు జెటావత్ రాజేష్ , జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్‌లు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి ప్రమాదకరంగా నోరు తెరుచుకున్న మాన్యువల్ సంపుపై ఇనుప గ్రిల్ ఏర్పాటు చేయించారు. ప్రమాదకర సంపుపై ఇనుప గ్రిల్ వేయించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్‌కు తాండవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## హైస్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్



హై స్కూల్ స్లాప్ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ.

**నందిగామ, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:** నందిగామ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో నిర్మిస్తున్న హైస్కూల్ రెండవ అంతస్తు భవన నిర్మాణ స్లాబ్ పనులను గురువారం నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ పరిశీలించారు. సర్పంచ్ వెంట షాద్నగర్ ఎఎంసి డైరెక్టర్ సి నర్సింలు, ఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్ తదితరులున్నారు.

## మొయినాబాద్ అభివృద్ధి కోసం కృషి చేస్తా

### కౌన్సిలర్ అప్పల సంధ్య సురేష్‌యాదవ్..

**మొయినాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కొత్తగా ఏర్పడిన మొయినాబాద్ మున్సిపాలిటీలో 15వ వార్డు సభ్యురాలుగా అప్పల సంధ్య సురేష్ యాదవ్‌ను గెలిపించిన ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానని అప్పల సంధ్య సురేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మండలంలోని అమ్డాపూర్ గ్రామమాజీ ఉపసర్పంచ్ నాగార్జునాచారి నూతనంగా ఏర్పడిన అవార్డు సభ్యులు నాయకులు మాంగల్ అత్తయ్య మద్యపాగ శ్రీను రాజేష్ గౌడ్ తదితరులు కలిసి ఉప్పల సంధ్య సురేష్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా సంధ్యా సురేష్ మాట్లాడుతూ ప్రజలు నమ్మి గెలిపించినందుకు 15వ వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. 15వ వార్డులో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన మొయినాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల సంధ్య సురేష్‌ను సన్మానిస్తున్న అమ్డాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ నాగార్జునచారి

## చేవెళ్ల ఆర్డీవోగా పార్థసింహారెడ్డి

**చేవెళ్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** చేవెళ్ల నూతన ఆర్డీవోగా పార్థసింహారెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేసిన ఆర్డీవో బదిలీపై వెళ్లడంతో ఆస్థానంలో పార్థసింహారెడ్డి బాధ్యతలు చేపట్టి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండి మండలాల్లో మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన పార్థసింహారెడ్డి

## విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థపై మాక్ పార్లమెంట్





సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి చంద్రప్ప,



కోట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో మాక్ పార్లమెంట్ సమావేశంలో ప్రధానమంత్రి, మంత్రులు, స్పీకర్‌గా విద్యార్థులు,

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థపై విద్యార్థులు మాక్ పార్లమెంట్ సమావేశం కార్యక్రమం కేంద్ర ప్రభుత్వంలోని పీఎం శ్రీ స్కీమ్ పథకంలో భాగంగా విద్యార్థులు స్పీకర్, ప్రధానమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు వంటి కీలక పాత్రలను పోషిస్తూ పార్లమెంట్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అదే విధంగా విద్యర్థులు చట్టాల రూపకల్పన ప్రశ్నోత్తరాల సమయం వివిధ అంశాలపై చర్చలు, తీర్మానాల అమోదం వంటి ప్రక్రియలను అనుకరణ రూపంలో సమర్థవంతంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి చంద్రప్ప మాట్లాడుతూ. విద్యార్థులు మాక్ పార్లమెంట్‌లో జరిగే ప్రజాస్వామ్య వ్యవస్థపై కళ్ళకు కట్టిన్నట్లు విద్యార్థులు మాక్ పార్లమెంట్ నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని విద్యార్థులను అభినందించారు. మాక్ పార్లమెంట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లోతైన అవగాహన పెంపొందించుకొని నాయకత్వ లక్షణాలు, వాక్చాతుర్యం, ఆత్మ విశ్వాసం మరియు సామాజిక బాధ్యతలను అభివృద్ధి చేసుకోని విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, యాదవరెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, లక్ష్మణ్, మల్లేశం వెంకటేశం, కాశ్మీర్‌బేగం, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శేరిగూడలో రక్తదాన శిబిరం

### మానవత్వాన్ని చాటుకున్న మొద్దు కరుణాకర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడకు చెందిన మొద్దు కరుణాకర్ రెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకుని సామాజిక బాధ్యతను చాటుకున్నారు. గురువారం శేరిగూడలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 35 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. హెల్త్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ సురేందర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొద్దు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పుట్టినరోజున ఆడంబరాలకు ఖర్చు చేయడం కంటే, ప్రాణాపాయంలో ఉన్న ఒకరికి రక్తాన్ని అందించి వారి ప్రాణాలను కాపాడడంలోనే నిజమైన సంతోషం ఉందన్నారు. రక్తదానం పట్ల యువతలో అపోహలు తొలగాలని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో రక్తం కొరత వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తన వంతుగా చిన్న సాయం చేయాలనే ఉద్దేశంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 35 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ రాములు, టెక్నీషియన్ సంపత్, నాయకులు తాళ్ళ బాలశివుడు గౌడ్, మొద్దు సుష్మా, విజయ్, నరసింహారెడ్డి గ్రామస్తులున్నారు.

## ప్రతి పల్లె అభివృద్ధి చెందడమే లక్ష్యం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ రూరల్, ఫిబ్రవరి 27,(ప్రభాత వార్త):** గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పునరుద్ఘాటించారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పర్యటించిన ఆయన, గ్రామాభివృద్ధికి సంబంధించి పలు కీలక పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లావణ్య రామకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అదనపు తరగతి గదుల నిర్మాణానికి సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రఘు గౌడ్, తదితర నేతలతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర వికాసం కోసం నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం, గ్రామంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతతో, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ లను ఆదేశించారు. తదనంతరం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను కలిసి ఎమ్మెల్యే శంకర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు స్పష్టమైన భావ వ్యక్తీకరణ అవసరం

### అనురాగ్ గ్రూప్ ఛైర్మన్ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:** విద్యార్థులు స్వతంత్ర ఆలోచన, వేదిక భయం తొలగించుకోవడం స్పష్టమైన భావ వ్యక్తీకరణ వంటి నైపుణ్యాలు పెంచుకోవాలని అనురాగ్ గ్రూప్ ఛైర్మన్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. అనురాగ్ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో మహీంద్ర ప్రైడ్ క్లాస్‌రూం ఆధ్వర్యంలో ఎంప్లాయబిలిటీ డొమైన్ స్కిల్స్ శిక్షణ ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనురాగ్ గ్రూప్ ఛైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణాలతోపాటు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, రేరీర్ సిద్ధత వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిగత బలాలు బలహీనతలను గుర్తించడం, సంస్థల్లో అవసరమైన ప్రవర్తనా నైపుణ్యాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడం గురించి మహీంద్రా అండ్ మహీంద్ర గ్రూప్ ప్రతినిధి పూర్ణిమ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ డీన్ పి. నారాయణ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





అనురాగ్ యూనివర్శిటీలో జరిగిన శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో పాల్గొన్న అనురాగ్ గ్రూప్ ఛైర్మన్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి.

## మండల విద్యాధికారిగా చెన్నయ్య బాధ్యతల స్వీకరణ

**ధారూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ధారూర్ మండల విద్యాధికారిగా చెన్నయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థ ు మరింత బలోపేతం చేయడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ు అందించడంతో పాటు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, సమయపాలన పాటిస్తూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ు పెంపొందించాలని ఆయన సూచించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన చెన్నయ్య ు మండలంలోని పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరిస్తున్న చెన్నయ్య

## మంచినీటి సమస్యకు పరిష్కారం

### - రూ.4 లక్షలతో పైప్‌లైన్ పనులు ప్రారంభించిన సర్పంచ్

**కొత్తూరు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** కొత్తూరు మండలంలో ఇన్మూల్ నర్వ గ్రామం లో రూ.4 లక్షల జీపీ నిధులతో పైప్‌లైన్ పనులకు గురువారం సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ శంకుస్థాపన చేశారు.ఇక ఇనుముల్ నర్వ గ్రామ ప్రజలను ఇబ్బంది పెట్టుతున్న మంచినీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో నల్లాల ద్వారా సరైన నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సమస్యను పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.4 లక్షలు కేటాయించారు. కోడిచెర్ల రోడ్డుపక్కన ఉన్న అండర్‌గ్రౌండ్ సంప్ నుంచి మెయిన్ రోడ్ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ వరకు కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులు పూర్తయిన తర్వాత గ్రామంలో ప్రతి ఇంటికి సమృద్ధిగా నీటి సరఫరా అందుతుందని తెలిపారు. ప్రజల ప్రాథమిక అవసరాల్లో ముఖ్యమైనది మంచినీరు. గ్రామ అభివృద్ధి దిశగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు మా కృషి కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ సిరాజ్, గ్రామ సెక్రటరీ, గొడుగు రవి, రషీద్, వార్డు సభ్యులు రవికుమార్, కే కుమార్, రాజన్ వై బాబు, మంజుల తదితరులు పాల్గొన్నారు.



పైప్‌లైన్ పనులు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ లలిత గోపాల్ నాయక్,తదితరులు



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన కౌన్సిలర్ అశోక్

## మాజీ మంత్రిని కలిసిన కౌన్సిలర్

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన చాకలి అశోక్ మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేయగ ఆమె అభినందించారు. వార్డు పరిధిలోని ప్రజలపక్షాన నిలబడిన సమస్యలును పరిష్కరించి అభివృద్ధి చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి కౌన్సిలర్‌గా గెలుపొందిన అశోక్‌ను ఎమ్మెల్యే సబిత రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు పరిధిలోని అన్ని కాలనీలలో, బస్తీలలో మౌలిక వసతుల కొరత లేకుండా అన్ని విధాల అభివృద్ధి పరుచుకోవాలని సూచించారు.

## అంగడి చిట్టంపల్లిని అభివృద్ధిబాటలో నడిపిస్తా

### సర్పంచ్ సిద్ధన్నగారి యాదవరెడ్డి



పూడూరు మండలం అంగడి చిట్టంపల్లి గ్రామంలో అండర్‌డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ యాదవరెడ్డి,తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** అందరి సహకారంతో అంగడి చిట్టంపల్లి గ్రామాన్ని అభివృద్ధిబాటలో నడిపిస్తామని సర్పంచ్ సిద్ధన్నగారి యాద వరెడ్డి పేర్కొన్నారు .గురు వారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామంలో ఉన్న వివిధ కాలనీ ల్లో ప్రధాన సమస్యగా ఉన్న చోట అండర్ డ్రైనేజీ నిర్మాణపు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ గ్రామంలో అక్కడక్కడ మురుగునీరు ప్రవహిస్తున్నం దున ఈ సమస్య పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు.ప్రస్తుతం వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా బోరువావిలో కొత్తబోరు మోటారును బిగించామని,ఆయా కాలనీల్లో నీటి సరఫరా అయ్యే పైపుల లీకేజీలకు మరమత్తులు చేసి సరిచేయడం జరిగిం దన్నారు.గ్రామంలోని ప్రధాన చౌరస్తాలతోపాటు అన్ని వీధుల్లో స్ట్రీట్‌లైట్లను అమర్చామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమత,పంచాయతీ వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా ఇళ్లను కూల్చివేస్తామనడం అమానుషం

### బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ

**కేశంపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మూసీ నది సుందరీకరణ పేరుతో నిరుపేద ప్రజల ఇళ్లను కూల్చివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేయడాన్ని బిజెవైఎం రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...బాపు ఘాట్ దగ్గర మధుపార్క్‌లో దాదాపు 140 కుటుంబాలు గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాయని, ఇప్పుడు అకస్మాత్తుగా ఇళ్లను కూల్చివేస్తామని ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం అమాను షమని శివాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు.పేద ప్రజల ఇళ్లను కూల్చి వేయడమే అభివృద్ధి కాదని, పునరావాసం, పరిహారం చట్టబద్ధ హామీలు లేకుండా తీసుకునే చర్యలు అన్యాయమని పేర్కొన్నారు. అదే సమయంలో మూసీనది పరివాహక ప్రాంతంలో కొందరు బడాబిల్డర్లు నిర్మాణాలు చేపడుతున్న విషయం ప్రభుత్వానికి కనిపించడంలేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పేదల ఇళ్లపైనే కఠినచర్యలు తీసుకుంటూ, పెద్ద పెద్ద బడా బాబుల నిర్మాణాలపై మౌనం ఎందుకు పాటిస్తున్నారని శివాజీ ప్రశ్నించారు.అభివృద్ధి పేరుతో బలహీన వర్గాలపై ఒత్తిడి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. మూసీ సుందరీకరణ నిజంగా ప్రజల కోసమే అయితే పారదర్శక విధానం, చట్టబద్ధ ప్రక్రియ, సముచిత పునరావాసం ఉండాలని శివాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కుల్కచర్ల,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** పేదకుటుంబాలకు అండగా ఉంటామని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ అన్నారు. మండలపరిధిలోని ఘణపూర్ గ్రామానికి చెందిన ఇష్టపల్లి సాయప్ప అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ మానవత్వంతో సాయప్ప అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వెంకటష్‌ను అభినందించారు. ఎంతోమంది పేద ప్రజల కుటుంబాలకు ఆర్థికసాయం చేసి అదుకుంటున్నాడని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు హనుమంతు,వెంకటయ్య, ఎల్లయ్య, పాండు,తదితరులు పాల్గొన్నారు.

## నూనె గింజల పంటల సాగుపై అవగాహన

**కొడంగల్,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామరైతు వేదికలో గురువారం నూనె గింజల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టీఆర్‌బీకే కోఆర్డీనేటర్ దాక్టర్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు నూనె గింజల పంటల ప్రాముఖ్యత సాగు పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, చీడ పీడల నివారణ తదితర అంశాలపై రైతులకు విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శంకర్‌రాథోడ్,మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీలత,ఏఈఓలు,ఉపసర్పంచ్,గ్రామస్థులు,రైతులు పాల్గొన్నారు.





ఆమనగల్లులో వీడ్కోలు సన్మానం పొందుతున్న ఎస్సై వెంకటేశ్

## బదిలీ అయిన ఎస్సైకి ఘనంగా వీడ్కోలు

**ఆమనగల్లు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వర్తించి కమిషనరేట్‌కు అటాచ్‌పై వెళ్ళిన ఎస్సై వెంకటేశ్‌కు గురువారం ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఘన వీడ్కోలు లభించింది. సిఐ జానకిరాంరెడ్డి నేతృత్వంలో స్టేషన్ పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి ఎస్సై వెంకటేశ్‌ను శాలువాలు, పూలమాలలతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈసంధర్భంగా ఎస్సై వెంకటేశ్ మాట్లాడుతూ పదవీకాలంలో శాంతి భద్రతలకు సహకరించిన ప్రజలకు, సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో బదిలీలు సర్వసాధారణమైనవని, పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది తదితరులు ఉన్నారు. కడ్తాల సిఐ గంగాధర్, ఆమనగల్లు ఎస్సై సీతారాంరెడ్డి, ఎఎస్సై మురళీధర్‌రెడ్డి, రాంరెడ్డి, హెడ్‌కానిస్టేబుళ్ళు రాజేందర్, లక్ష్మణ్, పోలీసులు పి. మల్లేశ్, శివారెడ్డి, శ్రీశైలం, శ్రీను, శివ తదితరులు ఉన్నారు.

## జంగారెడ్డిపల్లిలో సమస్యలు పరిష్కరించండి

**ఆమనగల్లు,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** మున్సిపాలిటి పరిధిలోని 4వవార్డు జంగారెడ్డిపల్లిలో పెనవేసుకున్న సమస్యలకు పరిష్కారం చూపాలని ఆవార్డు కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు కోరారు. పలుసమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పలు వీధులు సిసిరోడ్లు, అండర్‌డ్రైనేజీ వ్యవస్థలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరాను మెరుగుపరచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రానున్న బడ్జెట్ రూపకల్పనలో జంగారెడ్డిపల్లి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని కోరారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు

## కాంగ్రెస్‌తోనే పేదల సొంతింటి కల సాకారం

**కుల్కచర్ల,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో నక్క నిలమ్మ సత్యయ్యకు, సందికొడుకు సువర్ణ, మోహన్‌కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో నిర్మాణం పూర్తి చేసుకుని గురువారం గృహ ప్రవేశాలు నిర్వహించారు.ఈ గృహప్రవేశాలకు సర్పంచ్ గడ్డం వెంకటయ్య స్థానిక నాయకుతలో కలిసి పాల్గొని ఆయా కుటుంబాల దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా మార్కెట్ కమిటి ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారులు నూతన గృహప్రవేశంచేయడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంత మొగులయ్య, సినియర్ నాయకులు వెంకటయ్య గౌడ్, మాజి ఎంపిటిసి ఆనందం,జి.



ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న నేతలు

రమేష్, మురళీకృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య,ఫిల్డ్‌అసిస్టెంట్ వెంకటయ్య ,కండక్టర్ మక్బుల్, కే.శ్రీనివాస్, నర్సింలు, బాలయ్య, శ్రీశైలం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 26,(ప్రభాతవార్త):** అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ తదితర గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. కూలీలు కొలత ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.307లు వస్తాయని అన్నారు. సంబంధిత అధికారుల సూచనల ప్రకారం పనులు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రషోద్దీన్ తదితరులు ఉన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన గోలిమాలన్ బీ మృతి చెందడంతో గురువారం నాడు వారి కుటుంబ సభ్యులను కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచు సుందరి అనిల్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచు సాదత్ పటేల్ అద్వర్యంలో రూ, 11, వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు,



కరీంపూర్ గ్రామంలో మృతుడు కుటుంబానికి ఆర్థికం సాయం అందజేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్, గ్రామ సర్పంచు సాదత్ పటేల్,

# వైభవంగా రథోత్సవం



**ఆమనగల్లు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** శ్రీవేంకటగిరి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం రథోత్సవ వేడుకలు వైభవంగా సాగాయి. దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఈఏడాది కూడా రథోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయమే ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామివారి రథంను (తేరు) లాగి సందడి చేసి సంప్రదాయాన్ని చాటారు. మున్సిపాలిటి 5వవార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. పుష్పాలతో రథాన్ని చూడముచ్చటగా అలంకరించి ఆకట్టుకున్నారు. రథంపై కొలువుదీరిన స్వామివార్లను ఊరేగింపు చేశారు. ఈసందర్భంగా భక్తులు కోలాహలం ఆకట్టుకున్నది. ఆలయ ధర్మకర్త, ప్రధాన పూజారి గూడ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

## భావితరాలకు కల్తీలేని ఆహారాన్ని అందించాలి

- -రైతాంగ సమస్యల పరిష్కరం లాభసాటి ధర సాధనకై అఖిల భారత్ కిసాన్ సంఘ్ కృషి చేస్తుంది
- -జాతీయ అధ్యక్షుడు సాయిరెడ్డి అన్నోజిగూడలో మూడు రోజుల పాటు జరిగే అఖిల భారత్ కిసాన్ సంఘ్ సమావేశాలు ప్రారంభం
- -దేశంలోని ఆయా రాష్ట్రాల నుండి 813 మంది రైతు ప్రతినిధుల రాక



అన్నోజిగూడ రాష్ట్రీయ విద్యాకేంద్రంలో మూడు రోజుల పాటు జరిగే అఖిల భారత కిసాన్ సంఘ్ జాతీయ సదస్సు ప్రధాన విశేషాలు విలేకరుల సమావేశంలో వెల్లడిస్తున్న కిషాన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడు సాయిరెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:** రైతాంగ సమస్యల పరిష్కరం లాభాసాటి ధర సాధనకై భారతీయ కిసాన్ సంఘ్ నిరంతరం కృషి చేస్తుందని అఖిల భారత కిసాన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడు కె. సాయిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ అన్నోజిగూడ రాష్ట్రీయ విద్యా కేంద్రంలో మూడు రోజుల పాటు జరుగనున్న భారతీయ కిసాన్ సంఘ్ అఖిల భారత సమావేశాలు గురువారం అట్టహాసంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు అయిన సాయిరెడ్డి భారతమాత చిత్రపటానికి పూజలు చేశారు. భగవాన్ బలరాం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిల భారత కిసాన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ విధానాలు, ధరల హామీ, సాగు ఖర్చులు, ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. రైతుల హక్కుల పరిరక్షణ, వ్యవసాయ రంగ బలోపేతం, స్వదేశీ వ్యవసాయ విధానాల ప్రోత్సహానికి సంబంధించిన భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయాలు గైకొంటారని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు, ట్రేడ్ డీల్, వ్యవసాయ రంగంలో క్రిమి సంహారక మందులు వాడకుండా సేంద్రీయ వ్యవసాయ విధానం అమలు తీరుపై లోతుగా ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు తెలిపారు. రసానియక మందుల వాడకం ద్వారా ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు మనం తినే ఆహారం కలుషితం కాకుండా ఉండేందుకు సేంద్రీయ వ్యవసాయ పంటలు పండించడానికి అవసరమైన కార్యాచరణ రూపొందించేందుకు సమావేశంలో ఆయా ప్రాంతాల నుండి విచ్చేసిన రైతు ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సమాలోచనలు చేస్తారని అన్నారు. మార్చి 1 వ తేదివరకు జరిగే సమావేశాల్లో దేశంలోని ఆయా రాష్ట్రాలకు చెందిన కిషాన్ సంఘ్ ప్రతినిధులు దాదాపు 813 మంది హాజరయ్యారని తెలిపారు. ఆయ రంగాల్లో నిపుణులైనవారు పాల్గొని భవిష్యత్తు తరాలకు మంచి కల్తీలేని ఆహారాన్ని అందించడానికి ఈ సమావేశం ఇటు రైతులకు, అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేస్తుందని అన్నారు. విలేకరుల సమావేశంలో అఖిల భారత కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహిని మోహన్ విశ్వ, తెలంగాణ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు జెఎస్. రంగారావు, భారత కిషాన్ సంఘ్ ప్రచారక్ రాము, సీసీఎంబీ శాస్త్రవేత్త ఎవి. రావు, కిసాన్ సంఘ్ ప్రతినిధులు హరిభట్ల భానుశర్మ, దేశంలోని ఆయా రాష్ట్రాలకు చెందిన భారత కిసాన్ సంఘ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయవంతమైన మెగా వైద్య శిబిరం

**చేవెళ్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అపోలో ఆసుపత్రి సౌజన్యంతో చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పలు విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని మొత్తం 360 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పరీక్షల సందర్భంగా 20 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు.

వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి మరియు డాక్టర్ వైభవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి సాధారణ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చని తెలిపారు.

స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్స్ పేదోళ్ల దయాకర్ మనీషా అనంత్ రెడ్డి మీనాక్షి సత్యనారాయణ మరియు బీజేపీ నాయకులు మాణిక్య రెడ్డి శర్వలింగం ఇంద్రసేన రెడ్డి అశోక్ చంద్రశేఖర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అభిశేఖర్ రెడ్డి మధుకర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి పాగా వెంకటేష్ చాకలి శ్రీనివాస్ కృష్ణ రెడ్డి జైసిమహ రెడ్డి రవి మరియు బిజెపి నాయకులు చేవెళ్ల గ్రామస్తులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు

## యువత స్వయం శక్తితో ఎదగాలి

గ్రంథాలయ సంస్థ
జిల్లా చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి

**షాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** యువత స్వయం శక్తితో ఎదిగి పది మందికి ఉపాధి కల్పించే స్థాయిలో ఉండాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని హైదరాబాద్ గ్రామంలో మహమ్మద్ గౌస్ ఏర్పాటు చేసిన నూతన చికెన్ సెంటర్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంపెనీలకు కేంద్రంగా మారిన హైతాబాద్ లో యువత వ్యాపారాలు నిర్వహించుకోవడానికి మంచి అవకాశం ఉందన్నారు. రానున్న రోజుల్లో హైతాబాద్ మంచి వ్యాపార కేంద్రంగా మారనుందన్నారు. ఇక్కడ అవకాశాలను అందిపుచ్చుకొని యువత వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, హైతాబాద్ సర్పంచ్ కర్రోళ్ల శాంతమ్మ యాదయ్య, సోలిపేట సర్పంచ్ రాజేందర్రెడ్డి, అంతారం సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఖజామియా పటేల్, రవీందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జహంగీర్, ఎండి బురాన్, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, కావలి రవి, టేకుల చంద్ర రెడ్డి, గౌస్ పాషా, దస్తగీర్, బాలయ్య, శేఖర్, శ్రీనివాస్, గౌరేశ్వర్ ముదిరాజ్, సుభాష్ రెడ్డి, కిషోర్, కావలి ప్రశాంత్, ప్రవీణ్, కృష్ణ, శేఖర్, మహమ్మద్ అమేజాని తదితరులు పాల్గొన్నారు.



హైతాబాద్ గ్రామంలో చికెన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు

## శంషాబాద్‌లో లిమ్స్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యేలు శంకర్, ప్రకాష్‌గౌడ్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** శంషాబాద్ లోని లిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ఆసుపత్రిని వారు లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యేల వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



శంషాబాద్‌లో లిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు



.ప్రతాప సింగారంలోని శ్రీ అయ్యప్ప గుడిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి తదితరులు.

## గుడిలో నమాజ్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ ప్రతాప సింగారంలోని అయ్యప్ప గుడి ఆవరణలో ఓ వ్యక్తి నమాజ్ చేయడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఆలయం వద్ద పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. సదరు వ్యక్తిని స్థానికులు పోలీసులకు అప్పగించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని గురువారం స్థానిక మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి సందర్శించి సంఘటనపై ఆరా తీశారు. హిందు దేవాలయాల పట్ల అమానుషంగా ప్రవర్తించే వ్యక్తులపై అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంబడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్, బద్దం కుమార్, పి. ప్రభాకర్ గౌడ్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ అబేదా బేగం తదితరులున్నారు.

## అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్న కౌన్సిలర్ ఎస్పి శివ

**షాద్‌నగర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** షాద్ నగర్ 26వ వార్డులో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఇటీవలే గెలుపొందిన బిఆర్ఎస్ కౌన్సిలర్ ఎస్పీ శివ గురువారం పలువురు అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, ఫరూక్ నగర్ తహసిల్దార్ నాగయ్యలను మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారికి స్వీట్ అందజేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అధికారులు ఎంతో చిత్తశుద్ధితో నిజాయితీతో పని చేశారని వారందరికీ బిఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ ఎస్పి శివ కృతజ్ఞతలు తెలిపారు.



మున్సిపల్ కమిషనర్ సునీతను కలిసిన కౌన్సిలర్

## పోలీసులమని పరిచయం..

**నేరాల నుండి జాగ్రత్తగా ఉండాలంటూ అర తులం బంగారం చోరీ..**

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పోలీసులమని పరిచయం చేసుకున్నారు. నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలంటూ నమ్మబలికారు.. తీరా అర తులం బంగారంతో ఉడాయించారు. ఈ ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది వివరాల్లోకి వెళితే.. కావలి కుమార్ (59) అంతప్పగూడ గ్రామం నుండి శంకరపల్లికి బ్యాంకు పని మీద వచ్చాడు. అయితే ఫాతేపూర్ బ్రిడ్జి దగ్గరకు రాగానే రామంతాపూర్ వైపు నుండి ఒక బైక్ పైన ఇద్దరి వ్యక్తులు వచ్చి బండి ఆపి మేం పోలీసులని ఐడి కార్డ్ చూపించి నువ్వు జాగ్రత్తగా ఉండాలి ఇక్కడ దొంగతనాలు జరుగుతాయని చెప్పి నీ చేతి కి ఉన్నా ఉంగరాలు తీసి కవర్లో పెట్టి దాచుకో అని చెప్పారన్నారు. అతని స్కూటీలోనే ఒక కవర్‌లో పెట్టి వెళ్ళిపోయారు. అతను తర్వాత బ్యాంకు చేరాక కవర్లో తీసి చూడగా రెండు రాళ్లు కనపడడంతో మోసపోయానని గ్రహించి పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకరపల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఆర్థిక సమస్యలతో ఉరివేసుకొని ఓవ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్‌కు చెందిన సాయికుమార్ (35) గురువారం కొండాపూర్-హెచ్‌పిసిఎల్ సమీపంలోని ప్రభాకర్ ఎన్‌క్లేవ్ వెంచర్‌లోని ఓ వేపచెట్టుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని తీసీ కుటుంబసభ్యులకు తెలియజేసి వివరాలు సేకరించారు. ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.

### మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లో గురువారం మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఘణాపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి తండ్రి స్వర్గీయ బద్దం యాదిరెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఘణాపూర్‌లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్య కార్మికులకు గోపాల్‌రెడ్డి-స్వప్న దంపతులు దుస్తులను అందజేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, నాయకులు వేముల గోవర్దన్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది రాజశేఖర్, శారద, ఎల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సొంతింటి కల నిజం చేస్తున్న కాంగ్రెస్



లక్ష్మీరావుగూడాలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇల్లు గృహప్రవేశం చేయిస్తున్న మధుసూదన్ రెడ్డి, తదితరులు

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి

**షాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** నిరుపేదలు కలలు కనే సొంతటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని లక్ష్మారావు గూడ గ్రామంలో చేవెళ్ల సుభాన్ రెడ్డి, మేకల మల్లేష్ లు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం మధుసూదన్ రెడ్డి లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేరుస్తోందని తెలిపారు. పేద పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు కుమార్, ప్రభాకర్ రెడ్డి నాయకులు రవీందర్ నాయక్, మల్లారెడ్డి, అనంతరెడ్డి, ఆంజనేయులు, సుభాష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జోగి అశోక్, శ్రీనివాస్, రఫిక్, మహేష్, శేఖర్, గౌరీశ్వర్, రాఘవేందర్, దయాకర్, మహేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, పెంట రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**మేడ్చల్‌లో..**

**మేడ్చల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పేద ప్రజల సొందింటి కలను నెరవేర్చడమే రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో వనస సుదర్శన్ నిర్మించుకున్న ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటిని నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన వారికి రూ 5 లక్షలు అందజేస్తున్నదని అన్నారు. పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన పథకంతో ప్రజలు ఇళ్లను నిర్మించుకుని గృహ ప్రవేశాలు చేపడుతూ సంతోషంగా ఉన్నారని తెలిపారు.అర్హులైన పేదల ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విదంగా కిందిబస్తీలో సుభద్ర మల్లేష్, శ్రీలేఖ, వినోద్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, రమేష్, శివ శంకర్, రాజు, కౌడ మహేష్, రాకేష్, వెంకటేష్, రంజిత్, రమేష్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న హరివర్ధన్‌రెడ్డి, నేతలు